# అంతర్యామి అలసితి సోలసితి

అన్నమాచార్య

అంతర్యామి అలసితి సోలసితి ।
ఇంటత నీ శరణిదే జొచ్చితిని ॥

కోరిన కోర్కులు కోయని కట్లు
తీరవు నీవతి తేంచక ।
భారపు బగ్గాలు పాప పుణ్యములు
నేరుపుల బోనీవు తేంచక ॥ 1 ॥

జనుల సంగముల జక్క రోగములు
విను విడువవు నీవు విడిపించక ।
వినయపు దైన్యము విడువని కర్మము
చనదది నీవిటు శాంతపరచక ॥ 2 ॥

మదిలో చింతలు మైలలు మణుగులు
వదలవు నీవవి వద్దనక ।
ఏదుటనె శ్రీ వేంకటేశ్వర నీవదే
అదన గాచితివి అట్టిట్టనక ॥ 3 ॥